# దంచి కొట్టిన వాన..

▪ పొంగిపొర్లిన వాగులు ▪ రాకపోకలకు అంతరాయం ▪ దెబ్బతిన్న పంటలు

ధారూరు: మైలారంలో కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న పత్తి పంట

ధారూరు: మైలారం కొత్తతండాలో దెబ్బతిన్న పత్తి పంట

ధారూరు, సెప్టెంబర్ 25: ధారూరు మండల పరిధిలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో దోర్నాల్-ధారూరు స్టేషన్ (కాగ్నా) వాగు పొంగి పొర్లుతున్నది. బుధవారం ఉదయం దోర్నాల్, అంపల్లి, గురుదోట్ల, నాగారం, కుమ్మరిపల్లి, దోర్నాల్ తండాతో పాటు పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండల పరిధిలోని మైలారం ముందలి తండాకు చెందిన విస్లవత్ రాజుకు చెందిన రెండుఎకరాలు, రమావత్ శంకర్‌నాయక్ చెందిన ఆరు ఎకరాలు, రమావత్ గోపాల్ నాయక్‌కు చెందిన ఎకరాన్నర, మైలారం గ్రామానికి చెందిన పి.శ్రీనివాస్‌ది ఎకరా పత్తి పంట, మైలారం కొత్త తండాకు చెందిన రవినాయక్‌కు చెందిన వరి పంటలు దెబ్బతిన్నాయి. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలు నీటితో నిండిపోయాయి.

**మర్పల్లి:** మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం మధ్యాహ్నం సమయంలో కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లాయి.. మర్పల్లి నుచి కోటమర్పల్లి వెళ్లే రోడ్డు వాగు, మర్పల్లి-మోమిన్‌పేట వెళ్లే దారిలో సిరిపురం వాగుపై నుంచి వరద నీళ్లు ఉధృతంగా ప్రవహించాయి.. దీంతో రెండు గంటల పాటు రాకపోకలు నిలిచి పోయాయి.. సిరిపురం వాగు వద్ద మట్టి, కలుపుమొక్కలతో నిండిపోయిందని అధికారులు స్పందించి జేసీబీతో తొలగించాలని సిరిపురం గ్రామస్తులు కోరుతున్నారు

## 'కార్యకర్తలకు అండగా ఉంటా'

రామచంద్రయ్య పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పూడూరు, సెప్టెంబర్ 25: నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా తాను అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల్ గ్రామానికి చెందిన రామ చంద్రయ్య కొంత కాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ దవాఖానలో చికిత్స పొంది స్వగ్రా మానికి వచ్చారు. విషయం తెలుసుకున్న మహేశ్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి రామ చంద్రయ్య ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి,ఆర్.వెంకట్, జి.నర్సింహులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మారేపల్లి కేజీబీవీలో విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ తుల్జప్ప, సీఈవో అశోక్

పెద్దేముల్, సెప్టెంబర్ 25: విద్యార్థులు అన్ని రంగాల్లో సృజనాత్మకతను పెంపొందించు కోవాలని ఏకలవ్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ తుల్జప్ప, సీఈవో అశోక్ అన్నారు. మండల పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాల, మారేపల్లి కేజీబీవీ పాఠశాలల్లో విద్యావాహిని కార్య క్రమంలో భాగంగా ప్రాజెక్టు వర్క్‌లు నిర్వహించారు. సీనియర్లకు వంట గదిలో దొరికే దినుసులు వాటి ఉపయోగాలు, జూనియర్స్‌కు ఔషధ మొక్కల ఉప యోగాలపై ప్రాజెక్టు వర్క్‌లను చేయించారు.అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బుధవారం ఆయా పాఠశాలల్లో బహుమతులు అందించారు.కార్యక్రమంలో బాలికల పాఠశాల జీహెచ్ఎం అక్కమాదేవి, కేజీబీవీ ఎస్వో రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలి

కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్‌గౌడ్

వికారాబాద్, సెప్టెంబర్ 25 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజీవ్ గాంధీ విగ్రహంపై ఉన్న శ్రద్ధ ప్రజల రక్షణ పై లేదని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ అన్నారు. బుధవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో ఇటీవల కుక్క కాటుకు గురైన బాలుడు మోయిస్ ని పరామర్శించి ఆర్థిక సాయం చేసి, వైద్యసాయం అందిస్తామని హామి ఇచ్చారు. కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జిల్లా వాసిగా చెపుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహం మీద పెట్టిన దృష్టిలో 50 శాతం ప్రజల రక్షణ కోసం పెడితే చాలా బాగుంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రకాంత్, బీఆర్ఎస్ నాయ కులు సమద్ , సర్పరాజ్ , మల్లేష్ గౌడ్, ఎల్లారెడ్డి , చందు గౌడ్, ప్రవీణ్, సల్మాన్ , రఫీ , వెంకట్ గౌడ్ , ఎజాజ్ , తిరుపతి రెడ్డి , భాగ్యరాజు , మహేశ్, సురేశ్, రాజపత్రి రెడ్డి , వెంకట్ గౌడ్ , మధుసూదన్ , ప్రశాంత్ , యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ గ్యాస్ పత్రాలు అందజేత..



కులకచర్ల, సెప్టెంబర్ 25 : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ ఉపా ధ్య క్షుడు భీంరెడ్డి, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ కులకచర్ల మండల అధ్య క్షుడు బీఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుస్మసముద్రం గ్రామంలో సబ్సిడీ గ్యాస్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం రూ. 500లకే గ్యాస్ లిలిండర్‌ను అందిస్తుందని తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వీరస్వామి, పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్‌నాయక్, గ్రామ అధ్యక్షుడు కేశవులు, వడ్డె రాములు, బాబు, యాదయ్య, కులకచర్ల మాజీ ఎంపీటీసీ ఆనందం, రాంచంద్రయ్య, గోవింద్, కృష్ణయ్య పాల్గొన్నారు.

### నేడు పరిగిలో పీఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా

కులకచర్ల, సెప్టెంబర్ 25 : మన ఊరు-మనబడి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం పరిగి నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ తెలిపారు. గత ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఒత్తిడితో గ్రామ స్థాయిలో పార్టీలకు అతీతంగా పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు పనులు నిర్వహించారని వారికి బిల్లులు ఇప్పటి వరకు చెల్లిం చక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పరిగి బస్‌స్టాండ్ దగ్గర 10గంటలకు నిర్వహించే నిరసన కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పనులు చేసిన కాంట్రాక్టర్‌లు రావాలని కోరారు.

పెద్దేముల్, సెప్టెంబర్ 25 : 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏ వారసులకు త్వరితగతినా ప్రభుత్వం ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేసి వీఆర్ఏల కుటుంబాలను ఆదుకోవాలని పలువురు వీఆర్ఏలు బుధవారం మండల తహసీల్దార్ కె.కిషన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్య క్రమంలో వీఆర్ఏలు జనార్దన్, టి.వెంకటయ్య, ఇస్మాయిల్, నర్సింహులు, బంటు బాల య్య, వెంకటయ్య, హనుమంతు తదితరులు ఉన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి ఉచిత వైద్యశిబిరాలు



పెద్దేముల్ : గొట్లపల్లిలో మెగా వైద్య శిబిరం

పూడూరు మండలం ఎన్కెపల్లి గ్రామంలో ఉచిత వైద్యం కోసం లైన్‌లో ఉన్న గ్రామస్తులు

పెద్దేముల్, సెప్టెంబర్ 25: గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని మండల మాజీ జెడ్పీటీసీ ధారాసింగ్ అన్నారు. బుధవారం గొట్లపల్లిలో వికారాబాద్ మహావీర్ జనరల్ హాస్పిటల్ సౌజన్యంతో ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సింహులు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గొట్లపల్లి గ్రామస్తులు 174 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు అందేలా చూడడం అభినందనీయమన్నారు. కార్యక్ర మం లో నాయకులు ఉత్తమ్‌చంద్, లొంక నర్సింహులు, ఎన్.ఎల్లారెడ్డి, పెండ్యాల ప్రవీణ్‌కుమార్ గుప్తా, నసీర్, డీవై నర్సింహులు, ప్రకాశ్‌రెడ్డి, రాంరెడ్డి, మహేశ్, రాములు, రఫీక్, సలాం, మల్లప్ప స్వామి, చంద్రప్ప, గోరేపటేల్, సంజు, డాక్టర్లు ఐశ్వర్యారెడ్డి, అనురాగ, రమాదేవి, మౌర్య, పీఆర్ వోలు మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సుధాకర్, పంచాయతీ కార్యదర్శి పరమేశ్, పాల్గొన్నారు.

**పూడూరు:** కురుస్తున్న వర్షాలకు అనారోగ్యం బారిన పడకుండా ఉచిత వైద్య శిబిరం నిర్వ హించినట్లు యువజన సంఘం నాయకుడు కిష్టం రవి పేర్కొన్నారు. బుధవారం పూడూరు మం డలం ఎన్కెపల్లి గ్రామంలో కిష్టం రవి ఆధ్వర్యంలో సుమారుగా 350 మందికి పట్నం మహేందర్‌రెడ్డి హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కిష్టం రవీందర్ మాజీ ఎంపీటీసీ సురేందర్, బి.చందు, ఎన్.అనంతయ్య, సురేశ్, కుర్వ నర్సింహులు, చాకలి విష్ణు తదితరులు ఉన్నారు.

## కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ సీజ్: నిందితులు రిమాండ్

నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ టీం, కులకచర్ల పోలీసులు

కులకచర్ల, సెప్టెంబర్ 25 : కుళ్లిన అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను సీజ్ చేసి కేసునమోదు చేసినట్లు కులక చర్ల ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చౌడాపూర్ మండల కేంద్రంలోని శశిధర్ కిరాణ దుకాణంలో అల్లం వెల్లుల్లి పేస్ట్ అమ్ముతున్నారని తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించగా కుళ్లిన అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను గుర్తించారన్నారు. యజమానిని విచారించగా మహబూబ్‌నగర్‌లోని బాలకృష్ణ, వెంకటేశ్వర్లు ద్వారా అల్లం వెల్లుల్లి పేస్టును కొనుగోలు చేసినట్లు తెలిపారు. వారు ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారని విచారించగా కీసర మండ లంలోని దామోదర్‌రెడ్డి దగ్గర నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. అక్కడికి వెళ్లి పరిశీలించగా నాణ్యత లేని అల్లం వెల్లుల్లి పేస్టు ఉందని గుర్తించి కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్టును తయారు చేస్తున్న ముకుంద జింజర్, గార్లిక్ ప్లేస్ట్ ఇండస్ట్రీపై దాడులు నిర్వహించి 200 కిలోల కుళ్లిన అల్లం, వెల్లుల్లిపేస్టుతో సహా మొత్తం 1138 కిలోలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు స్వాధీనం చేసుకున్న అల్లం వెల్లుల్లి పేస్టును కులకచర్ల పోలీస్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడంతో పాటు శశిధర్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, దామోదర్‌రెడ్డి లను రిమాండ్ చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడైనా కల్తీ పదార్థాలు తయారు చేసినా, విక్రయించినా వారిపై చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ సందర్భంగా నకిలీ ఆహార పదార్థాలను తయారు చేస్తున్న వారిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ టీం సభ్య లను, కులకచర్ల పోలీసులను ఎస్పీ అభినందించారు.

## దెబ్బ తిన్న పంటలను పరిశీలించిన అధికారులు

పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు సంజూవ్ రాథోడ్, శిరిషా

ధారూరు, సెప్టెంబర్ 25: అధిక వర్షాల వల్ల పత్తి పంటలో నీరు నిల్వ ఉండి ఉన్న పొలాలను కాలువల ద్వారా బయటికి పంపించాలని ధారూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మైలారం ముందలి తండా, కొత్తతండా గ్రామం లో భారీ వర్షం కురవడంతో దెబ్బతిన్న పత్తి, వరి, కంది పంటలను వ్యవసాయ విస్తరణ అధి కారులు సంజూవ్ రాథోడ్,శిరిషా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి, నష్ట పోయిన పంటలను అంచనా వేసినట్లు తెలిపారు. ముంపునకు గురైన పంటలు త్వరగా కోలుకోవడానికి 19;19;19 యూరియా 10గ్రాముల లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారీ చేయాలని సూచించారు. వేరుకుళ్లు సోకిన పత్తి పంటలను 3గ్రాములు లీటర్ కాఫర్ ఆక్సిక్లోరైడ్ కలిపి పత్తి పంట మొదళ్ల దగ్గర పోయాలని రైతులకు తెలిపారు.

### వర్షాలకు గుట్ట కూలి ఇల్లు ధ్వంసం..

పూడూరు, సెప్టెంబర్ 25: పూడూరు మండలం చీలాపూర్ గ్రామానికి చెందిన వడ్డె తులశమ్మ నూతనంగా ఇల్లు నిర్మించింది. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో గుట్టపై ఉన్న పెద్ద రాతిగుండ్లు, మట్టి దిబ్బలు పడడంతో కొంత భాగం ఇల్లు, బాత్‌రూమ్, పైపులైన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. వర్షం సమయంలోనే పెద్ద రాతి గుండ్లు, మట్టి దిబ్బలు పడడంతో భయాందోళనతో బయటికి వచ్చినట్లు తెలిపారు. తన భర్త కొంతకాలం క్రితం మృతి చెందడంతో కూలీ పని చేస్తూనే పిల్లలను చదివిస్తూ ఇల్లు కట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని ఆమె కోరారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 25 : బొంరాస్‌పేట మండలంలో విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కొత్తగా నియమితులైన ఎంఈవో హరిలాల్‌కు యూ టీఎఫ్ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. మధ్యాహ్న భోజన పథకం బియ్యా న్ని అన్ని పాఠశాలల పాయింట్‌కు సరఫరా చేయాలని, విద్యార్థులకు రెండవ జత యూనిఫాం అందించాలని, హెచ్ఎం బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి అలవెన్స్ అందించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు ఈఎల్స్ మంజూరు చేయాలని, ప్రతినెలా హెచ్ఎంల సమావేశాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్ ఎంఈవోను కోరారు. ఇదిలా ఉండగా బొంరాస్‌పేట, దుద్యాల ఎంఈవోలు గానియమితులైన హరిలాల్, విజయరామారావులను పలువురు ఉపాధ్యాయులు సన్మానించారు.

### రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 25 : రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నెహ్రూనాయక్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన విధంగా రైతులకు పెట్టుబడి సహాయంగా రూ.7500లు అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని కూడా ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని, ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేయాలని నెహ్రూ నాయక్ డిమాండ్ చేశారు.

### బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలి

బంట్వారం, సెప్టెంబర్25 : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అక్రమంగా వెలుస్తున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్లలో బీజేపీ మండల శాఖ యువకులు బుధవారం ఫిర్యాదులు చేశారు. తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో రాములు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మైహీపాల్‌రెడ్డిలకు వినతి పత్రాలను అంద జేశారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు మహేశ్ యాదవ్, నాయకులు సుభాష్, రాజు, జగదీశ్వర్, నాగరాజ్, ఎం జగదీష్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి ఎంఈవోగా గోపాల్ బాధ్యతలు

ఎంపీడీవోకు జాయినింగ్ రిపోర్ట్ అందజేస్తున్న ఎంఈవో గోపాల్

పరిగి, సెప్టెంబర్ 25 : పరిగి మండల ఇన్‌చార్జి ఎంఈవోగా గోపాల్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పరిగిలోని జెడ్పీహెచ్ఎస్ నెం.1 ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న గోపాల్‌ను ఇన్‌చార్జి ఎంఈ వోగా నియమిస్తూ పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఇన్‌చార్జి ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన గోపా ల్ జాయినింగ్ రిపోర్ట్‌ను ఎంపీడీవో కరీంకు అందజేశారు.

### బంట్వారం ఎంఈవోగా వెంకటేశ్వర్‌రావు

బంట్వారం, సెప్టెంబర్25 : మండల నూతన ఎంఈవోగా పీ వెంక టేశ్వర్‌రావు బుధవారం బాధ్యతలను చేపట్టారు. మండలంలో సల్బ త్తాపూర్ గ్రామ పాఠశాలలో పని చేస్తున్న వెంకటేశ్వర్ రావుకు ఎంఈవో నియమించింది. దీంతో ఇక్కడ ఇన్‌చార్జిగా పని చేస్తున్న చంద్రప్ప నుంచి అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో రాములు చేతుల మీదుగా బాధ్యతలను స్వీకరించారు.

### చౌడాపూర్ ఎంఈవోగా రాంచంద్రయ్య

కులకచర్ల, సెప్టెంబర్ 25: చౌడాపూర్ ఎంఈవోగా రాంచంద్రయ్య నియ మితులయ్యారు. చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ ఉన్న త పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాంచం ద్రయ్యను ఈ సందర్భంగా పలువురు సన్మానించారు.

### ఉచిత శిక్షణ..

వికారాబాద్, సెప్టెంబర్ 25 : భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చిల్కూర్ నందు బ్యూటీ పార్ల ర్‌లో మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వను న్నట్లు సంస్థ సంచాలకులు రమేశ్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు 25-09-2024 సంస్థ కార్యా లయంలో లేదా ఫోన్ నెంబర్ల ద్వారా మీ పేరు నమోదు చేసుకోవాలన్నారు. అభ్య ర్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కు చెందిన వారై ఉండాలని, 19 నుండి 45 సంవ త్సరాల లోపు ఉండాలన్నారు. శిక్షణా కాలా పరిమితి 30 రోజులు ఉంటుం దన్నారు. 10వ తరగతి మెమో, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంక్ పాస్ బుక్ అన్ని జిరాక్స్ కాపీలు సమర్పించాలని తెలిపారు. ఉచిత శిక్షణతో పాటు శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి , ఉచిత భోజన సౌకర్యం , ఉచితంగా యూనిఫాం, టూల్ కిట్స్ ఇవ్వ నున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8500165190, 7981951167 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

### మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు

వికారాబాద్, సెప్టెంబర్ 25 : ప్రభుత్వ , ప్రైవేట్ ఐటీఐ కోర్సు ఐదో విడతలో మిగులు సీట్ల భర్తీ చేయడం కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ వికారాబాద్ ప్రిన్సిపాల్ నరేం ద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. (వాక్ ఇన్ అడ్మిషన్స్) కొత్తగా దర ఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 28న ఉద యం 11 గంటల వరకు చేసుకో వాల న్నారు. ( ఇదివరకు జరిగిన విడుదలలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు). పదవ తరగతి , ఎని మిద వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థు లకు ఈ అవకాశం కొన్ని కోర్సు లకు మా త్రమే ఉంటుందన్నారు. ఎనిమిదో తరగతి ఉత్తర్ణత విద్యార్థులు అర్హులని, ఆ వివ రాలన్నీ వెబ్ సైట్‌లో పొందుపరిచినట్లు వివరించారు. 1 ఆగస్టు 2024నాటికి 14 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యా ర్థులు దరఖాస్తులకు అర్హులని తెలిపారు. అప్లై ఏ వయస్సు వారైనా దరఖాస్తులకు అర్హులే, అన్ని వర్జినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్లోడ్ చెయ్యాలని తెలి పారు. http://iti.telangana.gov.in, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తామ న్నారు. వివరాలకు 91774 72488, 8555865421, 9177954 208 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

### 3 నుంచి ప్రాక్టికల్ తరగతులు

వికారాబాద్, సెప్టెంబర్ 25 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రెండోవ సెమిస్టర్ ప్రాక్టికల్ తరగతులు అక్టోబర్ 3వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఎస్ఏపీ కళాశాల ప్రిన్సిపాల్ మందారిక, అం బేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వికారాబాద్ ఎస్ఏపీ కళాశాల కో ఆర్డినేటర్ మల్లారెడ్డి బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలి పారు. వికారాబాద్ ఎస్ఏపీ కళాశాలలో జరిగే ప్రాక్టికల్ తరగతకులకు వికారాబాద్, తాండూరు, చేవెళ్ల, కొడంగల్, కుల్కచర్ల అంబేద్కర్ అధ్యయన కేంద్రం విద్యార్థులు హాజరు కావాలని సూచించారు.

### మరుగుదొడ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు..

కొడంగల్, సెప్టెంబర్ 25: దుద్యాల మం డలం కుదుకుమల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మురుగుదొడ్ల ఇబ్బందులపై నమస్తే తెలంగాణ దిన పత్రికలో వచ్చిన వార్తకు జిల్లా అధి కారు లు స్పందించారు. పాఠశాలలో మన బడిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ కింద మరుగుదొడ్లు మంజూరు కాబడ్డాయని, కాగా స్థానిక కాంట్రాక్టర్ 80 శాతం పనులు పూర్తి చేయడం జరిగింది. దీంతో విద్యా ర్థులు ఇబ్బందుల పడాల్సి వస్తుందని, దసరా సెలవుల్లోపు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను జిల్లా అధికారులు ఆదేశించారు. కాగా అప్పటి వరకు పాఠశాల ప్రాంగణంలోని ప్రాథమిక పాఠశాల మరుగుదొడ్లను హైస్కూల్ విద్యా ర్థులు వినియోగించుకోవాలని హెచ్ఎం కు ఆదేశాలు జారీ చేశారు